పత్రికాప్రకటన కాకినాడ, డిశంబర్ 22, 2018.

**ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు సలహాలు తెలియజేయండి.**

**రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలక్టర్ విజ్ఞప్తి.**

**ఖచ్చితమైన ఓటర్ల జాబితా కోసం ముసాయిదా ఓటర్ల జాబితా రాజకీయ పార్టీలకు అందజేత.**

**– కలక్టర్ కార్తికేయ మిశ్రా.**

రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, సలహాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను జిల్లా కలక్టరు కోరారు. ముసాయిదా మరియు తుది ఓటర్ల జాబితా తయారీ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారించాలని, జిల్లాలో బూత్ స్థాయి ఏజెంట్లు సంబంధిత బూత్ స్థాయి అధికార్లతో సమన్వయం చేయాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2019లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను 1-9-2018న ప్రచురించడం జరిగిందని, తుది ఓటర్ల జాబితాను 4-1-2019న ప్రచురించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటర్ల తుది జాబితా ప్రచురణ చేసేలోగా ఇప్పటి వరకు వచ్చిన ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు గానీ, సలహాలు గానీ వ్రాతపూర్వకంగా 7 రోజులలోగా అందజేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఏమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేసినచో సదరు వివరాలను తుది జాబితా 2019లో ప్రచురించి అందజేస్తామని కలక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం 4580 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలి :**

జిల్లాలో 4580 పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాల్సి ఉందని కలక్టర్ అన్నారు. ఇప్పటి వరకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 305 మంది ఏజెంట్లను, తెలుగుదేశం పార్టీ 1421, బిజెపి 173, సిపిఐ-8, సిపిఎం-12, బహుజన్ సమాజ్ పార్టీ -18, వైఎస్ఆర్‌సిపి- 2666 ఏజెంట్లను మాత్రమే నియమించారని, జిల్లాలో స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం అన్ని రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలన్నారు.

**మార్పులు, చేర్పులు అనంతరం తుది ఓటర్ల జాబితా :**

ప్రస్తుత ముసాయిదా ఓటర్ల జాబితాలో వివిధ రాజకీయ పార్టీలు చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా తుది జాబితాకు అనుబంధంగా వీటిని చేర్చడం జరుగుతుందన్నారు. వివిధ రాజకీయ పార్టీలు తమ ఖచ్చితమైన అభ్యంతరాలను వచ్చే వారంరోజులలోగా తెలియజేయాలన్నారు. జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితాను 1-9-2018న అన్ని రాజకీయ పార్టీలకు ఉచితంగా అందజేయడం జరిగిందని, తిరిగి మరలా వచ్చిన మార్పులు, చేర్పులతో ఖచ్చితమైన ఓటర్ల జాబితా అందజేయడానికి జిల్లాలో ఈ ప్రక్రియ చేపడుతున్నామన్నారు.

**నూతనంగా 2,46,890 ఓటర్లు :**

జిల్లాలో ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఇప్పటి వరకు నూతనంగా 2,46,890 ఓటర్లు చేర్చడం జరిగిందని కలక్టర్ తెలిపారు. 4-9-2018న ప్రచురించిన డ్రాఫ్ట్ రోల్‌లో 38,40,538 ఓటర్లు ఉండగా, నూతనంగా 2,46,890 ఓటర్లను చేర్చడం జరిగిందన్నారు . అదే విధంగా ఓటర్ల జాబితా 3849 తప్పులను సరిచేయడం జరిగిందని, 86,427 ఓటర్లను జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. జిల్లాలో 1365 సర్వీస్ ఓటర్లు ఉన్నారని, ఎలక్టోరల్ జండర్ రేషియో 1014 ఉందని, ఇపి నిష్పత్తి 1-9-2018 నాటికి 701 ఉందని, ప్రస్తుతం ఆ రేషియో 732గా నమోదయ్యిందన్నారు.

**ముసాయదా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు స్వయంగా అందజేసిన కలక్టర్ :**

జిల్లాలో రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా గుర్తింపు పొందిన రాజకియ పార్టీల ప్రతినిధులకు స్వయంగా అందజేశారు. బిజెపి ప్రతినిధి ఎనిమిరెడ్డి మాలకొండయ్య, టిడిపి సిటీ అధ్యక్షులు నున్న దొరబాబు, ఐఎన్‌సి పార్టీ ఇన్‌చార్జి కోలా వెంకట వర ప్రసాద్ వర్మ, బిఎస్‌పి కోఆర్డినేటర్ గిడ్ల సింహాచలం, వైఎస్ఆర్‌సిపి స్టేట్ జనరల్ సెక్రెటరీ రావూరి వెంకటేశ్వరరావు, సిపిఐకి చెందిన సిహెచ్.అజయ్ కుమార్, కె.వీరబాబు తదితరలకు కలక్టర్ ముసాయిదా ఓటర్ల జాబితాను అందజేశారు.

( సమాచార శాఖ చే జారీ)